Form II & III

# GRP GDC Bhainsa.

## DEPT. OF ECONOMICS

## STUDENT STUDY PROJECT THE YEAR 2020-21

| SL. No. | Title of the Project | Type of Project | No. Of the students involved | Names Of the students involved | Resource Person | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | 1.Online Shopping | (Group) | 5 | 1.Amjad BA III year<br>2.Ahmed Hussain BA II Year<br>3. Sheya BA II Year<br>4. Supriya BA II Year<br>5. Ch. Laxmi BA I Year<br>6. Abdul Asif BA I Year<br>. | Dr. M. Saraswathi<br>HOD<br>Dept. of<br>Economics | |
| 4 | 2. Poverty alleviation Programs of Telangana) | (Individual) | 15 | | | |

Principal
GRP Govt. Degree College
Bhainsa Nirmal Dist

(Form III SL NO 6) Form - II NO 3

# GRP GDC Bhainsa.

## DEPT. OF ECONOMICS

## STUDENT STUDY PROJECT THE YEAR 2020-21

# Online Shopping

**1.Amjad BA III year**

**2.Ahmed Hussain BA II Year**

**3. Sheya BA II Year**

**4. Supriya BA II Year**

**5. Ch. Laxmi BA I Year**

**6. Abdul Asif BA I Year**


**DR. M. SARASWATHI**

**ASST. PROFESSOR DEPT. OF ECONOMICS**


Principal
GRP Govt. Degree College
Bhainsa Nirmal Dist

**పరిచయం**: సంప్రదాయ కాలం నుండి వినియోగదారులు వస్తువులను నేరుగా ఉత్పత్తి దారుల నుండి కాకుండా విక్రయ కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేస్తున్నారు।ఆధునిక కాలంలో వినియోగదారుని అవసరాల ప్రాధాన్యత పెరగడం వాళ్ళ ఆన్లైన్ మార్కెట్టింగ్ వ్యవస్థ బాగా విస్తరించింది।। ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రస్తుతం వినియోగ దార్లు ఆన్లైన్ షా పిం గ్ పట్ల ఆసక్తి చూపుతున్నారు। వినియోగ దార్లు తమకు అవసరమైన వస్తువులను ఎంపిక ధరలు, నాణ్యత ఆధారంగాఎంపిక చేసుకొని స్వదేశీ మరియు విదేశీ సంస్థల వస్తువులను ఇంటినుండి కొనుగోలు చేసే అవకాశాన్ని ఆన్లైన్ మార్కెట్టింగ్ వ్యవస్థ అందిస్తున్నది।

**స్టడీ ప్రాజెక్ట్ యొక్క లక్ష్యాలు:**

1. ఆన్లైన్ మార్కెటింగ్ వ్యవస్థ పట్ల అవగాహన కల్పించడం।
2. ఆన్లైన్ మార్కెటింగ్ వ్యవస్థ వలన వినియోగ వ్యయంలో వస్తున్న మార్పులను పరిశీలించడం।
3. ఆన్లైన్ కొనుగోళ్ల వలన వ్యక్తుల పొదుపు స్వభావంలో వస్తున్న మార్పులను పరిశీలించడం
4. ఆన్లైన్ మార్కెటింగ్ వ్యవస్థ ప్రయోజనాలను సమస్యలను విశ్లేషించడం
5. ఆన్లైన్ మార్కెటింగ్ వ్యవస్థ వలన వినియోగప్రవృత్తి లో వస్తున్న మార్పులను పరిశీలించడం

స్పష్టీకరణ: ఆన్లైన్ కొనుగోళ్ల కారణంగా వినియోగదారుల వినియోగ వ్యయం అధికమై వినియోగ దార్లలో పొదుపు ప్రవృత్తి తగ్గుటకు దారి తీస్తుంది।

**పరిమితులు:-** ఆన్లైన్ వ్యవస్థ కొన్ని పరిమితులకు లోబడి పనిచేస్తుంది।

1. ఈ వ్యవస్థ లో షాపింగ్ చెయ్యాలంటే స్మార్ట్ ఫోన్, ల్యాప్టాప్, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో ఉండాలి।
2. తప్పనిసరిగా ఇంటర్నెట్ సౌకర్యం కలిగి ఉండాలి।
3. వివిధ ఆన్లైన్ షాపింగ్ అప్స్ పైన వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలి।
4. వినియోగదారులు ఆన్లైన్ లావాదేవీలను నిర్వహించేందుకు క్రెడిట్ కార్డు మరియు డెబిట్ కార్డు కలిగి ఉండాల్సిన అవసరం లేదు।

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 100 కు పైగా ఆన్లైన్ షాపింగ్ అప్స్ వాడకంలో ఉండి వినియోగదారులకు సేవలు అందిస్తున్నాయి. వాటిలో ముఖ్యంగా ఫ్లిప్కర్ట్, అమెజాన్... మొదలగునవి.

మన తెలంగాణలో ఎక్కువ ప్రజాధారణ పొందిన అప్ ఫ్లిప్కర్ట్ - ఇది 2007 లో స్థాపించబడింది ,దీని స్థాపకులు సచిన్ బన్సల్,బిన్నీ బన్సల్ ,దీని హెడ క్వాటర్ బెంగుళూరు లో ఉంది, దీని షాపింగ్ వ్యవస్థ దేశమంతటా పొందిన వ్యాపించిఉంది రెండోవ షాపింగ్ అప్ అమెజాన్ ఎక్కువ ప్రజాధారణ పొందిన అప్ ఇది 1994 లో స్థాపించబడింది ,దీన్ని స్థాపకులు జెఫ్ బేజాస్ దీని హెడ క్వాటర్ వాషింగ్టన్, పొందిన వ్యా క్వా యునైటెడ్ స్టేట్స్ లో ఉంది

ఇది దాదాపు ప్రపంచం మొత్తం దీని వ్యాపార వ్యవస్థ వ్యాపించబడింది కానీ మన తెలంగాణ లో మాత్రం రెండవ స్థానం లో నిలిచింది షాపింగ్ లో వస్తువులే కాకుండా తినే ఆహారం కూడా ఆన్లైన్ లో ఆడర్ చేయవచ్చు దిని కోసం కొన్ని అప్ కూడా అందుబాటులో ఉన్నాయి అవి స్విగ్గి ,జోమటో మొదలాగినవి .

**ఆన్లైన్ షాపింగ్ వల్ల లాభాలు:-**

1 ఆన్లైన్ షాపింగ్ వలన వినియోగదారుని సమయం డబ్బు ఆదా అవుతాయి సాధారణంగా
2 సాధారణంగా నగరాలలో ప్రముఖ పట్టణాలలో ట్రఫిక్ సమస్యలు కారణంగా వినియోగదారులు తమకు కావలసిన వస్తువులను కొనుగోలు చేయుటకు గంటల తరబడి సమయాన్ని అసౌకర్యాన్ని భరించాల్సి వస్తుందే ఆన్లైన్ షాపింగ్ పద్ధతి వలన ఈ ఇబ్బందిని అధిగమించవచ్చు

3. ఆఫ్ లైన్ షాపింగ్ వలన వినియోగదారుడు ప్రదర్శన ప్రభావమునకు లోనై తమకు అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేస్తున్నారు కానీ ఆన్లైన్ షాపింగ్ వలన వినియోగదార్లు తమకు కావలిసిన వస్తువులను మాత్రమే ఎంపిక చేసి కొనుగోలు చేయడం వలన అనవసరపు ఖర్చులు అరికట్టవచ్చు
4 నచ్చని వస్తువులను వినియోగదారుడు రిటర్న్ చెసే అవకాశం ఆన్లైన్ షాపింగ్ లో ఉంటుంది
5 ఆన్లైన్ షాపింగ్ కొన్ని సంస్థలు ఉచితంగా డెలివరీ సౌకర్యాన్ని అందిస్తున్నాయి
6.అరుదయిన వస్తువులను సులంభంగా ప్రముఖ సంస్థల నుంచి కొనుగోలు చేసి అవకాశాన్ని ఆన్లైన్ సంస్థ అందిస్తుంది
7. స్వదేశీ మరియు విదేశీ సంస్థలు సంబంధించిన నాణ్యతను కలిగిన వస్తువులను సులంభంగా ఆన్లైన్ షాపింగ్ లో పొందవచ్చు
8ఆన్లైన్ షాపింగ్ లో వినియోగదారుడు నేరుగా కొనుగోలు చేసె అవకాశం ఉనన్నందున్న మధ్య వర్తుల ప్రమేయాన్ని తగ్గించవచ్చు
9. నేటి కాలంలో అనేక మంది సీనియర్ సిటిజన్స్ తమ పిల్లల ఉద్యగారిత్య వేరే ప్రాంతాల్లో ఉండడం వలన వస్తువుల కోనుగోలుపై ఇబ్బందులు పడాల్సి వస్తుంది ఇటువంటి వారి కోసమే ఆన్లైన్ షాపింగ్ సహాయకరంగా ఉంటుంది

**ఆన్లైన్ షాపింగ్ వల్ల నష్టాలు**

1 ఆన్లైన్ నాసిరకం వస్తువులను కూడా ఆకర్షణీయంగా చూపెంచే ప్రమాదం ఉంది
2 ఆన్లైన్ వ్యవస్థలో కొనుగోలు చేసి వస్తువులను నచ్చని యెడల తిరేగపంపించడంలో వినియోగదారులకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందీ.
4 వివిధ వస్తువులకు ఆన్లైన్ వ్యవస్థలో వస్తువు యొక్క వారెంటి విషయంలో ఏమేన సమస్యలు తలెత్తినప్పుడు వినియోగదారులు సమస్య ఏ విధంగా పరిష్కరించుకోవలో తెలియక ఇబ్బంది పడుతున్నారు
5 సమస్య పరిష్కారానికి సరయేన అవగాహన లేక కొనుగోలు చేసిన వస్తువులను వినియోగించే లేక నష్టపోతున్నారు
6 కొన్ని బోగస్ సంస్థలు ఆన్లైన్ వ్యవస్థలో ప్రవేశించి వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువులకు బదులుగా నాసరకం వస్తువులు డెలివరీ ఇచ్చి వినియోగదారుని మోసం చెయ్యడం జరుగుతుందీ
7 ఆన్లైన్ వ్యవస్థ లో కొన్ని సంస్థలు వినియోగదారులకు తక్కువ ధరలకు మొబైల్స్ లప్ టాప్ ఎలక్ట్రానిక్ వస్తువుల అందిస్తామని మభ్యపెడుతు డబ్బులను దోచుకోవడం జరుగుతుంది
8 అసలు ధర కంటే ఎక్కువ ధరకు చూపించి ధరలు తగ్గినట్లు చూపించి వినియోగదారులను నష్టపరుస్తున్నారు
9 నిత్యావసర వస్తువుల కొనుగోళ్లపై తప్పుడు తూనికలు చూపించే వినియోగదారుని నష్టపరుస్తున్నారు
10 డెలివరీ ఏజెంట్ వల్ల మోసపూరిత చర్యల వల్ల ఒక వ్యక్తికి బదులుగా మరొక వ్యక్తికి ఒక వస్తువు కు బదులుగా మరొక వస్తువు డెలివరీ చేసే అవకాశం ఉంది
11 ఆన్లైన్ వ్యవస్థలో వినియోగదారులకు కోగోళ్లలోసంబంధించిన తమ హక్కులను సంబంధించిన పూర్తి అవగాహన లేక పోవడం వలన వినియోగదారులు మోసపోవడం జరుగుతుంది
12 ఆన్లైన్ వ్యవస్థలో ప్రదర్శింపబడుతున్న వస్తువుల పట్ల వినియోగదారులకు ఆకర్షణీయమైన ప్రదర్శనకు ప్రభావానికి గురవుతున్నారు।

**ఆన్లైన్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కొన్ని చర్యలు చేపట్టాల్సి ఉంది।**

వినియోగ దారులకు అందుబాటులో సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేయాలి వినియోదారులకు అందుబాటులో ఉన్న ఆవస్తువలను సాంకేతిక సమస్యలను ని పరిష్కరించాలి ఆన్లైన్ షాపింగ్ పై వినియోగదారులకు నమ్మకంకల్పించాలి

వస్తువుల నాణ్యతను సంబంధించింది ధ్రువీకరణ సంస్థలనుండి ధృవీకరించబడిన సంస్థలు అన్బున్ సంస్థల నుంచి విక్రయించినట్లైతే వినియోగదారుని ఆదరణ పొదంవచ్చు. ఆన్లైన్ సమస్థలకు సంభంధింవచ్చిన డెలివరీ ఏజెంట్ ఉద్యోగులు మొదలగు వారికీ ట్రైనింగ్ ఇచ్చి నమ్మకం గల వారిని నిర్దిష్ట ప్రమాణాలు పాటించినట్లయితే ఆన్లైన్ మోసాలు అరికట్ట వచ్చు. వినియోగదారులు ఆన్లైన్ వ్యవస్థ కొనుగోలు చేసేటప్పుడు తమకు అవసరమైన వస్తువులు అవసరమైన పరిమాణం లో నచ్చిన ధరలకకు ఎంపిక చేసుకొని అనవసరపు ఖర్చు తగ్గించవచ్చు
కొన్ని బోగస్ సంస్థలు ఇచ్చే మోసపూరితమైన ఆఫర్లను వినియోగదారులు ఆకర్షించబడకుండా వాస్తవాల్ని దృష్టిలో ఉంచుకొని షాపింగ్ చేయడం ఉత్తమం.